గ్రేటర్‌లో 'స్వచ్ఛదనం-పచ్చదనం' విజయవంతం

కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, ఆగస్టు 10 : వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం విజయవంతమైనట్లు కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల సహకారంతో జయప్రదం చేశామన్నారు. ఐదు రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన అంశాలను ప్రజల భాగస్వామ్యంలో చేపట్టామన్నారు. నగరంలో పచ్చదనం పెంపునకు కార్పొరేటర్లు, ప్రజల భాగస్వామ్యంలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటినట్లు వెల్లడించారు. పరిసరాల శుభ్రతను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. డివిజన్‌కు ఒక ప్రత్యేక అధికారిని నియమించి, 365 స్వయం సహాయక బృందాలతో ఆరు అంశాల్లో వ్యక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. 24 పాఠశాలల్లో పోటీలు నిర్వహించామన్నారు. 800 కిలో మీటర్ల మేర డ్రైనేజీలను శుభ్రం చేసినట్లు వెల్లడించారు. 319 చెత్త పాయింట్లను గుర్తించి శుభ్రం చేసినట్లు వెల్లడించారు. 13 వేల మంది ప్రజలు, 330 మంది ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేశామని, 2,535 వాహనాలను వినియోగించి 330 ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టామని కమిషనర్ వివరించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో 28,462 వీధి కుక్కలను గుర్తించామని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

మాట్లాడుతున్న సీఐ సంతోశ్‌కుమార్

ఆత్మకూరు, ఆగస్టు 10 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీఐ సంతోశ్‌కుమార్ అన్నారు. శనివారం పెద్దాపురం మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి సీఐ, ప్రిన్సిపాల్ దామెర అనిత, ఉపాధ్యాయులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుతో మంచి పౌరులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కమలాపురం రమేశ్ పాల్గొన్నారు.

కాజీపేట మీదుగా స్పెషల్ రైలు

కాజీపేట, ఆగస్టు 10 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే కాజీపేట మీదుగా ఈ నెల 14, 15 తేదీల్లో హైదరాబాద్- సంత్రగచి- హైదరాబాద్ మధ్య (07069/07070) స్పెషల్ రైలును నడిపిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైలు హైదరాబాద్‌లో ఈ నెల 14న ఉదయం 5.30 గంటలకు బయలు దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు సంత్రగచి చేరుకుంటుందని, తిరిగి మధ్యాహ్నం 3.50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 5.30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటుందని తెలిపారు. సికింద్రాబాద్, జనగామ, కాజీపేట , వరంగల్, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, చీకురుపల్లి, శ్రీకాకుళం రోడ్డు, పలాసా, బరంపూర్, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, కటక్, జైపూర్, కిన్జోహర్ రోడ్, భద్రాక్, బాలాసోర్, ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్లలో ఆగుతుందని తెలిపారు. ఈ రైలుకు ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ బోగీలుంటాయని చెప్పారు.

అనాథ వృద్ధురాలిని చేరదీసిన 'సహృదయ'

వృద్ధురాలికి భోజనం తినిపిస్తున్న యాకూబీ

ఎల్కతుర్తి, ఆగస్టు 10 : మండలంలోని పెంచికల్‌పేట శివారులోని కరీంనగర్ ప్రధాన రహదారి పక్కన గల బస్టాండ్‌లో ఉంటున్న వృద్ధురాలిని హనుమకొండలోని సహృదయ అనాథ వృద్ధాశ్రమం చేరదీసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వృద్ధురాలు కొన్ని రోజులుగా పెంచికల్‌పేట బస్టాండ్‌లో ఉంటూ పలువురు పెట్టే పండ్లు, అన్నం తింటూ బతుకుతున్నది. అయితే ఆమె పలు గాయాలతో నడవలేని స్థితిలో ఉండడంతో స్థానికులు హనుమకొండలోని సహృదయ అనాథ ఆశ్రమానికి సమాచారం అందించారు. ఆశ్రమ నిర్వాహకురాలు యాకూబీ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని వృద్ధురాలికి భోజనం తినిపించారు. ఆమె వివరాలు అడుగగా, ఎలాంటి సమాధానం చెప్పలేదు. దీంతో ఆమెను ఆశ్రమానికి తీసుకెళ్లారు. వృద్ధురాలి కుటుంబ సభ్యులు వచ్చే వరకు ఆమె యోగక్షేమాలు తానే చూసుకుంటానని యాకూబీ చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318996

FOR SALE

★Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-314865

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, CHALLA KRISHNA S/o SAMBAIAH, I Desirous to Change my name From CHALLA KRISHNA S/o SAMBAIAH to CHALLA KRISHNA REDDY S/o SAMBA REDDY Occ: School Assistant, Emp. ID: 2142676 and R/o H.No 3-1-242/5/B, Kakathiya Colony, Near Alankar Junction, Hanamkonda-506 001. T.S., India and Solemnly declare.

WANTED

jobs Apply Now!

★Wanted Asst. Doctor, Accountant, Pharmacist, Financial Counselor (With Hosp. Exp.), Nursing Staff (GNM, B.Sc Nur.) & Typist. Walk-in-interview Cell: 7337313271, 9949499959.
NTW-14430

ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

★మహబూబాబాద్, డోర్నకల్ రైల్వేస్టేషన్స్‌లలో ఎంక్వయిరీ ఆపరేటర్‌గా పని చేయడానికి 12th పాస్ అయిన వాళ్ళు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కావలెను. సంప్ర: సెల్: 7672032797.
NTK-325378

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఇక పంచాయతీ సమరం

- జీపీ ఎన్నికలకు కసరత్తు
- ఓటరు జాబితాపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ
- జిల్లాలో 208 జీపీలు.. 1,976 వార్డులు

హనుమకొండ, ఆగస్టు 10 : రాష్ట్రంలో మరో ఎన్నికల సందడి మొదలు కానుంది. ఇప్పటికే అంసెబ్లీ, లోక్‌సభ ఎన్నికలు పూర్తి కాగా, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొగ్గుచూపుతున్నది. ఎన్నికల నిర్వహణకు సీఎం సైతం సూచనప్రాయంగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పల్లెల్లో ఇక పంచాయతీ సమరం ప్రారంభం కానుంది. ఓటరు జాబితా రూపకల్పనపై జీపీ కంప్యూటర్ ఆపరేటర్లను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చింది. జిల్లా నుంచి ఏడుగురు కంప్యూటర్ ఆపరేటర్లు ఈ నెల 3వ తేదీన హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో నిర్వహించిన శిక్షణకు హాజరయ్యారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులకు త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. హనుమకొండ, పరకాల రెవెన్యూ డివిజన్లలోని 14 మండలాల్లో రెండు మున్సిపాలిటీల పరిధిలో ఉండగా, 12 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ పన్నెండింటిలోని 208 గ్రామ పంచాయతీల్లో 1,976 వార్డులు ఉండగా, వీటికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అయితే బీసీ కులగణన చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా? ముందు నిర్వహిస్తారా? అనే అంశంపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత లేదని పంచాయతీరాజ్ శాఖ అధికారులు అంటున్నారు. ఒకవేళ నోటిఫికేషన్ జారీ అయితే ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. 2019లో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించారు. ఈ సారి ఎన్ని దశల్లో నిర్వహిస్తారనేది ఎన్నికల సంఘం నిర్ణయించాల్సి ఉంటుందని చెబుతున్నారు. గ్రామ పంచాయతీల పాలకవర్గం గడువు ఫిబ్రవరి నెలతో పూర్తి కావడంతో అప్పటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన నడుస్తున్నది.

జిల్లాలో ఏడుగురికి శిక్షణ..

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ముందుస్తుగా గ్రామ పంచాయతీ ఓటరు జాబితా రూపకల్పనపై దృష్టి సారించారు. అసెంబ్లీ ఎన్నికల జాబితా ఆధారంగా గ్రామ పంచాయతీ పరిధిలోని వార్డుల వారీగా ఓటరు జాబితాను రూపొందించేందుకు ప్రతి జిల్లా నుంచి మాస్టర్ ట్రైనర్లకు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చారు. అందులో భాగంగా జిల్లా పంచాయతీ కార్యాలయంలో పనిచేసే డీపీఎం రాజు, ఆత్మకూరు జీపీ కంప్యూటర్ ఆపరేటర్ వినయ్, దామెర జీపీ నుంచి శివ, భీమదేవరపల్లి జీపీ నుంచి శరత్, నడికూడ జీపీ నుంచి సాగర్, శాయంపేట జీపీ నుంచి ప్రశాంత్, ధర్మసాగర్ జీపీ నుంచి ప్రదీప్ శిక్షణ పొందారని పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తెలిపారు. కాగా, ఈ ఏడుగురు మాస్టర్ ట్రైనర్లు జిల్లాలోని 12 మంది ఎంపీడీవోలు, 12 మంది ఎంపీవోలు, 208 పంచాయతీ సెక్రటరీలు, 44 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. అయితే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం పూర్తయిన తర్వాత శిక్షణ ఇచ్చే అవకాశం ఉంది. శిక్షణ అనంతరం వీరు ఆయా జీపీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను సిద్ధం చేస్తారు. జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 2019లో పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించారు. అప్పుడు జిల్లాలోని 130 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 2,11,200 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,05,320 మంది పురుషులు, 1,05,872 మంది మహిళలు, 8 మంది ఇతరులు ఉన్నట్లు పీఆర్ అధికారులు తెలిపారు. కాగా, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో పంచాయతీ ఎన్నికలు సర్కారు నిర్వహించనుందనే సమాచారంతో పల్లెల్లో సందడి వాతావరణం షురూ కానుంది. ప్రస్తుతం, గ్రామ పంచాయతీలు, జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారులు పాలనలో నడుస్తుండడంతో అభివృద్ధి

ఆర్టీసీ ప్రయాణికులకు 'శ్రావణ' డిస్కౌంట్

బస్ ఆన్ కాంట్రాక్ట్ (బీవోసీ) పద్ధతిలో 10 శాతం రాయితీ

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 10 : శ్రావణమాసం సందర్భంగా ప్రయాణికులకు ఆర్టీసీ బంపర్ ఆఫర్ అందిస్తున్నదని వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఇందులో భాగంగా బస్ ఆన్ కాంట్రాక్ట్(బీవోసీ) పద్ధతిలో పదిశాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. వివాహాది శుభకార్యాలు, ఫంక్షన్లు, విహార యాత్రలకు బీవోసీ పద్ధతిలో బస్సులు అద్దెకు ఇస్తామని పేర్కొన్నారు. సెప్టెంబర్ 3 వరకు రాయితీ అమలులో ఉంటుందని వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న వల్లకటి రాజ్‌కుమార్

కార్మికుల ఆత్మహత్యల నివారణకు కృషి

శాయంపేట, ఆగస్టు 10 : చేనేత రంగాన్ని బలోపేతం చేసి, నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోకుండా అండగా నిలుస్తామని రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష అభ్యర్థి వల్లకటి రాజ్‌కుమార్ అన్నారు. శాయంపేట చేనేత సంఘంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి సంఘం ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. టీఆర్పీఎస్ తరపున పోటీ చేస్తున్న తనకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో పద్మశాలి కులస్తుల కోసం శాశ్వత భవన నిర్మాణం, పేద, అనాథ పిల్లలకు ఉచిత హాస్టల్, విద్యా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. 50ఏళ్లు దాటిన పద్మశాలీలకు పింఛన్ అందించేందుకు కృషి చేస్తానన్నారు. చేనేత, మరమగ్గాల సబ్సిడీ రుణాల కోసం ప్రయత్నిస్తామన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, మండలాలలో గ్రామాల వరకు జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి ఐదేళ్లలో ఐదు లక్షల ఓటర్లను నమోదు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాశ్, పద్మశాలి సంఘం వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు శరత్, మల్లయ్య, నాయకులు బాసాని లక్ష్మీనారాయణ, చేనేత సంఘం అధ్యక్షుడు మామిడి శంకర్ లింగం, డైరెక్టర్లు బూర లక్ష్మీనారాయణ, రంగు ఆనందం, బాసాని వెంకటేశ్వర్లు, బాసాని చంద్రమౌళి, చిందం రవి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితం కోల్పోతారు

వేలేరు, ఆగస్టు 10 : గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలతో విలువైన జీవితాన్ని కోల్పోతారని కాజీపేట ఎక్సైజ్ శాఖ సీఐ చంద్రమోహన్ అన్నారు. వేలేరు గురుకుల రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాలలో ప్రిన్సిపాల్ రౌతు అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాలను సేవించడం, రవాణా చేయడం నేరమన్నారు. మత్తు పదార్థాలను సేవించడం వల్ల నర్వస్ సిస్టం పూర్తిగా దెబ్బతింటుందని సైకియాట్రిస్ట్ ప్రహసిత్ తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై మమత, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, కోటిలింగం, వీరమల్లు, ఆయూబ్ పాల్గొన్నారు.

ఆర్వోబీ గుంతలు పూడ్చకుంటే ఉద్యమిస్తాం

బీఆర్ఎస్ కార్పొరేటర్ మరుపల్ల రవి

ఆర్వోబీపై ఏర్పడిన గుంత

వరంగల్, ఆగస్టు 10 : దశాబ్దాల పోరాట పలితంగా సాధించుకున్న ఆర్వోబీపై పడిన గుంతలను పూడ్చకుంటే ప్రజలను సమీకరించి ఉద్యమిస్తామని బీఆర్ఎస్ కార్పొరేటర్, అండర్ రైల్వేగేట్ పరిరక్షణ సమితి కన్వీనర్ మరుపల్ల రవి హెచ్చరించారు. ఆర్వోబీపై పెద్ద గుంతలు ఏర్పడి ఇనుప చువ్వలు బయటి వచ్చి ప్రమాదకరంగా మారాయని, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఆర్వోబీపై వీధి లైట్లు వెలుగక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని, వీధి లైట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

ఏకశిల పార్కులో 'స్వచ్ఛభారత్'

వాకింగ్ ట్రాక్‌ను ఊడుస్తున్న వాకర్స్

హనుమకొండ, ఆగస్టు 10 : బాలసముద్రంలోని ఏకశిల పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 100 మంది వాకర్స్ పార్కులోని వాకింగ్ ట్రాక్, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుడు వంగ రాజిరెడ్డి మాట్లాడుతూ.. వాకర్స్ కమిటీ తీర్మానం మేరకు ప్రతి నెలా రెండో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటి పరిసరాలు, వీధులు, పార్కులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పచ్చిమట్ల ఎల్లాగౌడ్, గౌరవాధ్యక్షుడు చాడ దశరథ రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పడాల సోమయ్య, కోశాధికారి సుంచికాల రవీందర్‌రావు, సభ్యులు మావురపు మల్లారెడ్డి, బోనాల వీరస్వామి, దేవా, అరవింద్ బాబు, వేల్పుల సారంగపాణి, కుందారపు అరుణ, కామినేని సంధ్యారాణి, పిన్నింటి రమణారెడ్డి, బిల్లా రాజిరెడ్డి, వెలగం నరసయ్య, కొమ్ముల బాబు, బొల్లేపల్లి సారయ్య, మనోహర్, ఉపేందర్, సీమానాయక్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు వీరే..

తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 10 : తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగ సంఘం జిల్లా నూతన కమిటీని పబ్లిక్‌గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షుడిగా ధార దేవేందర్, అధ్యక్షుడిగా షేక్ వాజిద్ హుస్సేన్ జాఫర్, ఉపాధ్యక్షుడిగా పుల్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా వాంకుడు రమేశ్, సహాయ కార్యదర్శిగా ముశ్యం యోగానంద, కోశాధికారిగా కొండా సారంగపాణి, ప్రచార కార్యదర్శిగా బూడిద సురేందర్, మహిళా ప్రతినిధిగా మహ్మద్ రజియా, కార్యవర్గ సభ్యులుగా గడ్డం కళావతి, పుట్ట జానకి, అంబాల జయ, బొంకూరి ప్రభాకర్, ముఖ్య సలహాదారులుగా పుల్యాల వెంకటేశ్, మారపల్లి జాన్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

మెడికల్ షాపులో దొంగతనం

కాజీపేట, ఆగస్టు 10 : కాజీపేట సిద్ధార్థనగర్‌లో శనివారం తెల్లవారుజామున మెడికల్ షాపులో దొంగతనం జరిగింది. షాపు యజమాని తెలిపిన వివరాల ప్రకారం.. ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఆకుల నరసింహారావు సిద్ధార్థనగర్ చౌరస్తాలో సంతోష్ మెడికల్, జనరల్ షాపును నడుపుకుంటున్నాడు. శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో షాపునకు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం షాపు తీసేందుకు రాగా, షట్టర్ తాళం పగుల గొట్టినట్లు గమనించాడు. షాపులోని రూ.వెయ్యి ఎత్తుకెళ్లినట్లు చెప్పాడు. గుర్తు తెలియని వ్యక్తి తెల్లవారుజామున 3.20 గంటల సమయంలో షట్టర్ తాళం పగులగొట్టి షాపులోకి వచ్చినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయ్యిందన్నాడు. ఈ మేరకు కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

గ్రామాల్లో గుప్పుమంటున్న గుడుంబా

పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు

ఆత్మకూరు, ఆగస్టు 9 : పోలీసులు, ఎక్సైజ్, విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో ఆగస్టు మొదటి వారంలో గుడుంబా వ్యాపారులకు అవగాహన కల్పించినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికీ కొంతమంది యువకులు ద్విచక్రవాహనాలపై గుడుంబాను రాత్రి వేళల్లో రవాణా చేసి వ్యాపారులకు అందజేస్తున్నట్లు మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. గుడుంబాతో పాటు, బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు రాత్రి వరకు సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కాయం కష్టం చేసి సంపాదించిన డబ్బులు గుడుంబాకు తగలేస్తున్నారని మహిళలు ఆవేదన చెందుతున్నారు. గుడుంబా విక్రయదారులపై నిఘా పెట్టాలని పలు సమావేశాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే గుడుంబా వ్యాపారులతో నామమాత్రంగా సమావేశాలు నిర్వహించారని మహిళలు అధికారుల పనితీరుపై మండి పడుతున్నారు. అమ్మకాలు జరిపే కేంద్రాలపై నిఘా పెట్టాలని కోరుతున్నారు.

20 లీటర్ల గుడుంబా పట్టివేత

వ్యక్తి అరెస్ట్.. బైక్ స్వాధీనం

శాయంపేట, ఆగస్టు 10 : గుడుంబాను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతడి బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. పెద్దకోడెపాక శివారులో శనివారం రూట్ వాచ్ నిర్వహిస్తుండగా, గంగిరేణి గూడెం నుంచి పెద్దకోడెపాకకు ద్విచక్ర వాహనంపై గుడుంబా రవాణా చేస్తున్న గుగులోత్ రాజ్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. అతడి వద్ద నుంచి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని రాజును అరెస్టు చేసినట్లు చెప్పారు. రూట్ వాచ్‌లో ఎక్సైజ్ ఎస్సై సులోచన, కానిస్టేబుల్ అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని ఇద్దరి మృతి

అమరేందర్ రెడ్డి, మల్లారెడ్డి(ఫైల్)

ధర్మసాగర్, ఆగస్టు 10 : టిప్పర్ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన మండలంలోని జానకీపురం గ్రామంలో శనివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామానికి చెందిన సారంపల్లి అమరేందర్ రెడ్డి(42), గురిజాల మల్లారెడ్డి (52) ధర్మసాగర్‌కు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. టిప్పర్ ధర్మసాగర్ నుంచి వేలేరుకు పోతున్నది. ఈ క్రమంలో జానకీపురం గ్రామ మూల వద్ద అతివేగంతో వచ్చిన టిప్పర్ బైక్‌ను ఢీకొట్టగా, ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ధర్మసాగర్ ఎస్‌హెచ్‌వో ప్రవీణ్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలకు పంచనామా చేసి పోస్టుమార్టం కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. అమరేందర్ రెడ్డి ఇద్దరు పిల్లలు, మల్లారెడ్డికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.

'ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కోసం సంస్థ ఏర్పాటు చేయాలి'

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 10 : ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల దోపిడీ నుంచి సిబ్బందిని కాపాడాలని తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మన్ అండ్ టీపీసీసీ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ ప్రభుత్వాన్ని కోరారు. కేయూలో నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మేడారపు సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మానవతారాయ్ మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో రూ.1.45లక్షల మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పని చేస్తున్నారని, వీరంతా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తూ అతి తక్కువ వేతనాలతో కుటుంబాన్ని పోషిస్తున్నారని వెల్లడించారు. వెంటనే పొరుగు సేవల సంస్థలను రద్దుచేసి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వపరిధిలో చట్టబద్ధమైన సంస్థను(కార్పొరేషన్) రూపొందించాలన్నారు. కార్యక్రమంలో సురాసి కృష్ణ, నిరుద్యో గ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పరిశోధక విద్యార్థులు తాళ్లపల్లి నరేశ్‌గౌడ్, గుండేటి సుమన్, నిరుద్యోగ జేఏసీ కేయూ ఇన్‌చార్జి అభిరామ రమేశ్, పల్లె శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ తరహాలోనే బీసీ ఉద్యమం

- బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తున్న బీజేపీ, కాంగ్రెస్
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

దీక్షలో పాల్గొన్న వినయ్ భాస్కర్, బీసీ నేతలు

హనుమకొండ, ఆగస్టు 10 : తెలంగాణ తరహాలో బీసీ ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగిన బీసీ సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తరహాలోనే గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బీసీ ఉద్యమం జరగాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా అందరు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే బీసీ కుల గణన చేపట్టాలని, తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, బీసీలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ రెండు బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయన్నారు. బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘాలన్ని ఏకతాటిపైకి వచ్చి బీసీ కుల గణన జరిగే వరకు పోరాటం చేయాలన్నారు. కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, నాయక